---

గుండె గుప్పున రొప్పుతుందా జిమ్మ జివ్వున లాగుతుందా చిందులాడే తొందరేదో రమ్మందా ॥2॥

నీ అందం పందిరి మంచం చోటిస్తే చాలే కొంచెం వయ్యారం ఉయ్యాలూగిస్తా

పున్నాగ పందిట్లోన సన్నాయి సందిట్లోన పన్నీటి జలకాలాడిస్తా ॥ నీ అందం ॥

నీ చూపు సుడిగాలి రేపింది వడగాలి ఆ గాలి వాలి వొళ్ళు తూలి ఝల్లుమంటుంటే

గుండె గుప్పున రొప్పుతుందా గువ్వ రివ్వున నవ్వుతుందా చిందులాడే తొందరేదో రమ్మందా

గువ్వల్లే ఆడిస్తాను గుండెల్లో పాడిస్తాను ముత్యాల ముద్దులు కురిపిస్తా

ఆ సోకుల రేకుల్లోన నీ చిగురుల పొగరుల్లోన నా ఆశల ఆవిరి రేగిస్తా... ॥ గువ్వల్లే ॥

ఆ నవ్వుల పువ్వుల్లో నే రవ్వలు పండిస్తా నీ యవ్వనమంతా గంధం తీసి ఘుమ ఘుమ లాడిస్తా

ఆ జాబిలి నీ కౌగిలి ఈ రేయి నా సొంతమైపోతే ఈ బంధమే ఆనందమై ఉయ్యాలజంపాలలై ఊగితే

ఆ ఊహలే నా ఊపిరై ఉబలాటమైతే ॥2॥

గుండె గుప్పున రొప్పుతుందా గువ్వ రివ్వున నవ్వుతుందా చిందులాడే తొందరేదో రమ్మందా

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy